



కీర్తనలు


భక్తి,జ్ఞాన భజనలు,పాటలు

త్రివేణి సంగమ మంగళ తరంగిణి యను అజీం భజన మాల









సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

శ్రీ గురవేనమః

త్రివేణి సంగమ మంగళ తరంగిణి

యను

అజీం భజనమాల

ఇయ్యది

అజీం ధడాఖ గారిచే

రచియింపబడి

శ్రీ॥ తాటి మెల్లయ్య గుప్త

బట్టలవర్తకులు షాద్‌నగర్ &

సర్దార్‌నగర్ గారి ద్రవ్యసహాయమున

ముద్రింపించబడినది

1957

 వెల 1—0—0

ఓం

త్రివేణీ సంగమ మంగళ తరంగిణి

యను

క్షేత్ర ప్రజనమాల

(ర చ యి త లు)

కర్నూల్ జిల్లా (ఆంధ్ర) వాస్తవ్యులును ప్రస్తుత నివాసము హైద్రాబాద్ జిల్లా షాబాద్ తాలూకా సర్దార్ నగర గ్రామ నిలయులగు శ్రీ మహమ్మద్ అబ్దుల్ రహమాన్ ధడాఖ జ్యేష్ఠపుత్రుండును శ్రీ కుమారస్వామి యతివరుల ప్రియశిష్యుండునగు మహమ్మద్ అబ్దుల్ అజీంధడాఖ గారి కవిప్రణీతంబయ్యె,

ప రి శో ధ కు లు

గుంటూరు జిల్లా పల్నాడు తాలూకా వైదపుర నివాసులగు వే॥ బ్ర॥ శ్రీ ఘటము సత్యనారాయణ శర్మగారిచే పరిష్కరింపబడినది.

(ప్ర కా శ కు లు)

కీ॥ శే॥ తాటిపిరమల్లయ్యగారి కుమారులు శ్రీ తాటి యెల్లయ్యగుప్త బట్టలవర్తకులు తాలూకా షాద్ నగర్ మరియు సర్దార్ నగర్ గారి ధనసహాయ్యమున ప్రచురింపబడియె.

శ్రీ హేవళంబి సం॥ వైశాఖ శు॥ ౧ మీాలు } మొదటి కూర్పు (౧౦౦౦) ప్రతులు.

ది 1–5–1957

ఓం

శ్రీరామచంద్ర గురు పరబ్రహ్మణేనమః

ఉపోద్ఘాతము

ఉ॥ జ్ఞానము తెల్పుచే కవన పద్ధతియందు రసంబుసందుసన్
జీవనమున సమున్నము రుచిన్ కళలందు వసంతు జెందు మేల్
త్రివేణియు త్రివేణి తీర్థములతో లసత్పవిత్ర తావు తావులో
పావనమైన సత్కవన ధారనుదారము సేతురా బుధుల్॥

క॥ లింగశరీరములోని య । మాంగల్యము శుద్ధగానుట
మానుషధర్మం । బంగములోపలి యమునా
గంగాస్నానంబెదాని కర్తృత్వమిలన్॥

క॥ వాణియు యమునయు గంగయు
ప్రాణులలోనదులునోచు పాత్రిబలుకులతో
వీణానాదముసేయ పు । రాణీకులు
శృతులవినరు లక్షుమియుగమిన్॥

వ॥ నిర్వికార నిరంజన మనోరంజితులగు మహాశయులారా జీవులకు జీవనము పావనమైన జీవనమే. జీవనమనగా నీరు ప్రతిమాలిన్యమును పరిశుద్ధి జేయుటయేగాక బలము తేజము ఆయువు ఆరోగ్యము ధైర్యము కళ కాంతి బుద్ధి ఆలోచనా శక్తుల నిచ్చుటకు ప్రతిమానవునకు ప్రధానమైన వస్తువ. అట్టినీరు వట్టిపోవక కట్టుబడక బహుళమునై ప్రవహించునది నది. నదులసంఖ్యాకములు పుణ్యప్రదములు అట్టి నదుల మునింగిన మానవుల మేనుల పూసిన ధూళిధూసరితములను పోగొట్టుటయే గాక పుణ్యమును కూడనిచ్చును. అందు ముఖ్యము గంగా యమునా సరస్వతులు అవి పరోక్ష

ములు, అపరోక్షములని రెండు విధములు కన్పించుట కన్పించకపోవుట. కనుగొనునవి నేత్రములు అవి రెండు విధములు. చర్మచక్షు జ్ఞానచక్షు జ్ఞాననేత్రము కాయశోధనకు కంచుకాగడ. అది ఆధారచక్రము మొదలు సహస్రారమువరకు కలిగిన డెబ్బదిరెండు వేల నరముల ప్రాణత్రాణ స్థానములను గల కళల కనిపెట్టుచుండును. దేహము లోగల గంగాయమునా సరస్వతీనదుల నదీరసంబుల దేహికి అనుభవము చేయుచుండును. కాయములో మనోబుద్ధి చిత్త అహంకార సంధులన్గల అంశన మాయామాయామాయైక త్రిమలముల శుద్ధిచేయుచు తిరిగుణంబుల గుణకర్మలంటనీక దేహికి ఉదాహరణంబులు తనువులో కనుపింపజేయుచుండును. జ్ఞాననేత్రాబ్జమును గురుపద బాలభాస్కరోదయముచే కని గంగా యమునా సరస్వతీ నదుల ప్రతినిమేషము స్నానము చేయనెరిగి ఆబలమున త్రికూటస్థాన మెక్కగలిగి కోటి సూర్యప్రభా భాసమైన నొక్కకోటినిగాంచి ఆనెనోటిమాటలువిని అవి కొన్ని పాటలుగా నేనుచెప్పబూనినందులకు ప్రాజ్ఞులైనవారలు సంతసింతురేమో అజ్ఞులైనవారలు నిరసింతురేమో దూషణా భూషణా తిరస్కారంబులుశరీరంబునకుగాని ఆత్మకులేవు. వానితో నాకు పనిలేదు.

ఇట్లు విన్నవించు

విబుధపద విధేయుడు

మహమ్మద్ అబ్దుల్ అజీంధడాఖ

పరిశోధకాభిప్రాయము

క॥ పరిశోధననే జేయుట । పరిశోధించుటలుగాదే
ప్రాణవము అదినా । అరచేతనున్నదా హరిహర
సరసీజోదరులకు అందనిదిగదా॥

క॥ పరిశోధననే జేయగ । కరువలి స్తంభించి కంచు
కాగడగొనినమై । మరుగుల తిరిగెడి యాతల । వరినా
మెరుగులనుదిద్ద వరగణపతినా॥

క॥ పరిశోధననే జేసితి । పరిపూర్ణంబైన బ్రహ్మ
భవనముమందున్ । దిరిగెడిసదుల మునింగెడి ।
తరుణుల తనువులను తళ్కు । తళ్కులనెల్లన్॥

ఉ॥ భావకవిత్వమిద్ది పొరపాటులుకల్గిన కల్గవచ్చుమై
దేవళమందు దేవుని మదిన్గనిపింపగజేయు శబ్దముల్
తావులుతప్పవచ్చు కవితావనితామణి బ్రహ్మపూరి
సంభావితపుష్పలావికగ బల్కెగదా అదిచాలదా కళల్॥

ఉ॥ బల్లనికూరయుప్పనెడు యూహదలంపక తల్లిచంక
జాబిల్లినిచూచుబాలకుని ప్రేముడిగాంచితిదీని నేను
నేపొల్లులుకానరావు పరిపూర్ణ రసామృతమూచు సత్కళా
వల్లికలల్లియుండె కొదువల్ గిదువల్ మదిమెంచబోక నా
చల్లనికాంతిలోమరగి । సాగిలిమ్రొక్కితి సంతసించితిన్॥

క॥ తాళముల రాగములతో । మేళనమై భక్తిరక్తి ।
మించెడుదీనిన్ । తూలికగజూచునరుడే ।
కూళసుమీ పగటిగుడ్ల । గూబయెజుమ్మీ॥

ఇట్లు
సుజనవిధేయుడు.
ఘటము సత్యనారాయణశర్మ వైద.

త్రివేణీ సంగీత సుధా తరంగిణి

ప్రథమ భాగము

వినాయక స్తవము

1. కీర్తన-రా॥ మోహన॥ తా॥ ఝంప.

శ్రీ గిరిజావరకుమార శ్రితజనా మనోవిహార
నేర మెన్నబోకుర నెరనమ్మియున్నవాడరా
మొరవినర శిశులిడర పరమకృపాకరగణేశ ॥శ్రీ॥
ప్రాకటమునిజనమన విభ్రాజితమత్ప్రభువర
ఏకదంతరావెరా ముల్లోకనేత నీవెరా
సాకుమురా ప్రోవుమురా నీకివె ప్రణుతులు గణేశ ॥శ్రీ॥
కేలుమోడ్చి నీపదముల మ్రోలనిలచియుంటిరా
జాలమువలదంటిరా భవజాలము లెడబావరా
బాలుడరా ఏలగరా జాలవదేలర గణేశ ॥శ్రీ॥
ధారుణి సర్దారనగర దాసాళిం ప్రేమవిహార
కోరినిన్ను వేడెనురా కోరికలీడేర్చరా
బ్రోవుముర కావుముర భూరిదయామయ గణేశ ॥శ్రీ॥

సరస్వతీ స్తవము

2. కీర్తన-రా॥ కల్యాణి॥ తా॥ రూపకము॥

శ్రీకరవరనీలవేణి శ్రితజనావనీ శర్వాణి ॥శ్రీ॥
పరమేష్ఠిరాణి పరమపావనిజననీ
సరసిజలోచని పాపవిమోచని

సకలభక్త మోక్షప్రదాయని
సురుచిరవీణా నాదవినోదిని
సురనరాది సత్కవీంద్రపోషణి ॥శ్రీ॥
భారతిమాంపాలయామి భవ్యరూపిణి భవాని
ధారుణీసద్గారునగర పురవిహారిణి
సారసమణిమయ హారభూషణి
సరసనుగుణ సత్ప్రకాశిని
హరిహరవిరాడగజాసాజీం కవి
ఘోరకలుష సంతాపనివారణి ॥శ్రీ॥

ఈశ్వర స్తవము

3. కీర్తన—రా॥ కల్యాణి॥ తా॥ రూపకము

గౌరీనాథ ప్రణవాత్మక
త్రిపురాంతకమహాదేవ ॥గౌ॥
కారుణ్యాత్మక ప్రభువర
కామిత దాయక చిద్విలాస
పరమోద్ధర భవవిదూర
భాసుర రజితాద్రివాస
ఫాలనేత్రమాం పాలయ

రామచంద్రమూర్తి స్తవము

4. కీర్తన—రా॥ నాదనామక్రియ॥ తా॥ ఆది॥

శ్రీరామప్రభువరరావేరా । నామనమునని న్నెరనమ్మితిర ॥శ్రీ॥
నీమహిమలు తెలియగజాలనుర । నీవేగతియని మొరలిడితినిర
కామాదిషడ్గుణవిదూరసదా। కాపాడు చుండుము పరాత్పర॥శ్రీ॥

సాకేతనిలయరఘుకులవీర । సాయుజ్యపదవి చేకూర్చుమురర
శాకాసురమదహరరణధీర । కారుణ్యసాగర రమావర ॥శ్రీ॥
సీతాంగనహృదయకమలలోల।పరంజ్యోతిస్వరూపాగమమాల
వాతాత్మజపూజితపదయుగళ । వాణీశనుతాశ్రితజనపాల ॥శ్రీ॥
ధారుణిసిద్ధార్ నగరవర । ధామాజీం దాసభవభయహర
క్షీరాబ్ధిశయనజగదాధార । క్రూరాసుర రావణసంహార ॥శ్రీ॥

సద్గురుమూర్తి స్తవము

5. కీర్తన-రా॥ కేదార॥ తా॥ ఏక॥

గురుచరణములకువందనం।మద్గురు॥మరువకచేసెద ప్రతిదినం॥గు॥
గురుచరణములీహృదయమునందున
స్థిరముగనిల్పియు వదలియుఅహం ॥గు॥
దుర్గుణములుబహు వదలగజేసియు
సద్గుణములుమది నిలుపగజేసెను ।శుభం శుభం ॥గు॥
తారకమంత్రప్రభావము తెలిపెను
తరించెమార్గము గ్రక్కునచూపెను। నిజం నిజం ॥గు॥
తనకరమునునా శిరముననునిచియు
మనమలరగనొక మంత్రము నేర్పెను । జపం క్రమం ॥గు॥
జపమిదిఅజపము త్రికూటిఇదియని
వృపముమీారకనుగొనె । హంసాక్షరాక్షరం ॥గు॥
కోరికతీర్చెను గురువరుడు మదిక్
కోరిభజించుచునుండుమజీమిక । క్షణం క్షణం ॥గు॥

6. కీర్తన-రా॥ దేశమిశ్రమ॥ తా॥ ఆది॥

నడునడువే ఇకసుడిబడకే। అత్రివేణిసంగము దాటవే
మడికట్టియు మదికికఓమనసా ॥నడు॥

పద్మాసనమును వేసియు బాగుగ । ఇటుఅటుకదలకకూర్చో
ముద్రాశాంభవి పట్టియుగట్టిగ ।ఊర్ధ్వముచూచుట నేర్చుకో
నీవూర్ధ్వముచూచుట నేర్చుకో
మదిగదిలో పదిలముతో
అదివచ్చెటిధ్వని వినునీవిక। మడికట్టియుమదికిక ఓమనసా ॥నడు॥
రేచకపూరకసుషుమ్న దారి ।నడువడి నేర్చుకో వడిగా
నీచాఊచాపాదములేయుచు । పోవలెతో డిబిడిపడక
నీచంచలమొదలీఅచట
అచలమనే స్థళమునసే
నిశ్చలతత్వముచూడవే। మడికట్టియుమదికిక ఓమనసా ॥న॥
భూచరిఖేచరిలక్షుశణ్ముఖి । ముద్రలునాల్గివిచూడు
ఎంచియుపంచుకోఐదవముద్ర । శాంభవిఅనునదిచూడు
ఈ శాంభవిముద్రనుచూడు
తిర్జనపు వేళ్ళకును
వుంచవెముద్రలపై ఇక । మడికట్టియు మదికిక ఓమనసా ॥నడు॥
సద్గారునగరులోనిలచెలజీము ।నమశ్శివాయ ఓం యనుచు
ఊర్ధ్వమునడచేమార్గంబావలక । పంపిణిస్థళమునుకనుచు
ఆ పంపిణిస్థళమును కనుచు
హరహరఓం శివశివఓం
అనుసహాయమొసగునేఈశుడు।మడికట్టియుమదికిక ఓమనసా ॥న॥

7. కీర్తన–రా॥ శివరంజని॥ తా॥ ఆట॥

సత్ప్రవర్తనఇదేనడతా । సత్యమే మనకర్మరా ॥స॥
రాగులేవై రాగులేగానీ। యోగులేమరిభోగులేగానీ
కర్మమొపలుట ఎవరివశమో

సత్యమేదశరథునితనయుడు । సత్యమునకై పాటుపడుటలు
పితరయొసంగిన ఆజ్ఞదాటక । సతిసమేతముకానకేగెను ॥స॥
ద్రౌపతి సైరంధ్రియయ్యె । విరాటుకొలువులో నిలచియుండ
చూచుచుండియుపాండవులు । ఆధర్మకర్మనువీడినారా ॥స॥
అడవిలోనుడిబడుటయే । ఆనలుడుఖేదామొంది రూపము
మారుటే
దమయంతిభర్తనువీడినాడే । స్వయంవరముసకలియలేదే
తప్పెనాఆధర్మకర్మజగమునా ॥స॥
జ్ఞానిగానీజ్ఞానహీనుడు గానిజపతపబలుడుగాని
మానవుండైజన్మమెత్తియు । మానవలదు ఆజీనుసత్యము ॥స॥

8. కీర్తన – రా॥ కమాచి॥ తా॥ ఏక.

దాటనునాఓడ దాటించుకృష్ణా
దాటించునాఓడ నన్నాదరించు కృష్ణా ॥దా॥
కృష్ణకృష్ణయనినిన్ను పదెపదే వేడుచుంటి
విష్ణుగోవింద ఈ విశ్వమందుగలుగుమాయా
విపులాబ్ధిదాటించు కృపనాదుపైననించు ॥దా॥
తనుమనుధనమంత నిండీయున్నదిఓడ
దీనబంధుదయాసింధు దిక్కునీవేరకృష్ణ ॥దా॥
డెబ్బదిరెండేండ్లు ఆయువుతో నుడిబడి
దబ్బానదాటించు ఇంక మునుగుతుందికృష్ణ ॥దా॥
మూడునుడులమునుగబోవ మొగ్గియున్నాదినావ
తోడిచేసి భక్తులతో ఓడనులాగించుకృష్ణ ॥దా॥

నాయంతపాపినరుడు జగమందు లేడుకృష్ణ
నీచెంతజేర్చి అజీం దాసుని బ్రోవుకృష్ణా ॥దా॥

9. కీర్తన – రా॥ శంకరాభరణము తా॥ తిశ్రగతి.

సాధించు ఓమనసా। శోధించు తారకం ॥సా॥
సాధన మెమంచి। సారమున్నది దీనినెగ్రోలుము ॥సా॥
ఈడపింగళతిరుగనేర్చి। జోడుజ్యోతులచూడనేర్చి
మూడుకాల్వలు దాటనేర్చి। నడువడి నుడువడి విడువక ॥సా॥
మూడువేణులసంగమున్నది। చూడహంసెటులాడుచున్నది
ఏడుకొండలెక్కిచూడు। జోడుఎవ్వడో జాడతెలియును
మూఢత్వము విడుచుచు నీవు। గూడుచు ఆడుచు పాడుచు॥సా॥
ఆది అంత్యము తెలిసిచూడు। నీదినాదనిమాని యుండు
పాదు తెలసి గురువుగుట్టు।బయలులో హాయలుగా
రయమున మేయిలో ॥సా॥
ఏ యే చోటలింగముండు।మాయవదలిజ్యోతియుండు
కాయభంగము జేసితె అజీం। ఏమది ఈమది చూడది ॥సా॥

10. కీర్తన – రా॥ కన్నడ తా॥ ఆది.

తళాతళాతళుకుల తళుకులోనె మెరుపుల
ఫెళ్ళపెళ్ళయురుముల కానరేతనువుల ॥తళా॥
బంగారుతీగెవంటి మెరపు ఛాయకన్యా
శృంగారవతి అది వలపుఛాయకన్యా
గంగాయమునలో మనుసుదాటదామె
భృంగివలెతిరిగి అంగభంగమయ్యిపోమె ॥తళా॥

ఇడపింగళలో ఉయ్యాలలూగెనాతీ
మూడువేణులపై కులుకుచుండునాతి
రెండుజ్యోతులమిన్నా నాతిజ్యోతిఆమె
నడచి చూచుటకు దారిదొరుకదామె ॥తళా॥

ధనకనకావస్తువులను కోరదాకాంత
ధ్యానజ్ఞానజపతపసుల కోరుఆకాంత
తనలోనిలచియున్న కాంతతెలియదామె
కన్నవారు జూపుటకు కరుణకలుగదామె ॥తళా॥
ఇట్టికాంత చెలిమినీకు దొరుకబోదు ఓఅజీం
పట్టుగురువు పాదములను జూపగలడు ఓ అజీం
నష్టేటబుట్టనీదు మునిగిపోవనామె
పట్టీడ్చెనాథుడెవడో కానరాడామె ॥తళా॥

11. కీర్తన - రా॥ శివరంజని తా॥ ఆట.

మనుజులంత మనములో కానరాత్మనాత్మల
మానరే పరనిందలా కానరేశివభక్తుల ॥మను॥
కన్నతల్లి తండ్రిసేవ జేయమతి భ్రష్టామెనా
అన్నియాత్రలుతిరిగెఘనులు ఇలలోపెక్కుండ్రున్నరే ॥
గురువునకు తనుమనుధనంబు దారబోసినవారలే
ధరలోదిరుగబుచ్చుకున్న శిష్యులధికములున్నరే॥మను॥
నీచులనిబహుదిక్కరింతురు చూచికొందరు బీదలా
వూచులాడలరు కాంతకనకము ఆశలోబడియున్నరే॥
విన్నకన్నవన్నివ్రాసిన నీవెలన్నవు అందురు
ధ్యానజ్ఞానులు పాటవిని ఆనంధమొందుచుందురే ॥మ॥

ధరను సర్దార్ నగరమందున నిలచియున్న అజీముదాసు
గురుకుమారస్వామి శిష్యుడు వ్రాసె కీర్తన అందురే॥మ॥

12. కీర్తన – రా॥ దుర్గా॥ తా॥ ఏక.

రామధ్యానం బెకదా మనసజపం। ఓ నీదువ్రతం ॥రామ॥
కామక్రోధంబులను కాల్పునదే రామజపం
ఓ రామజపం ॥రామ॥
రాముని నామము స్మరియించి కదా
రుషిమునులైరి కదా నీదుజపము చేసి సదా
స్నానస్థానం బెకదా తెలసినిజం
ఓ చేసిజపం ॥రామ॥
గురువు బోధించెగదా తారకమంత్రమునాడు
పరిపరివిధములతో సాధనజేసి చూడు
గురువు బోధించినదే గుట్టు ఇక పట్టు అజీం
ఓ నీదుమతం ॥రామ॥

13. కీర్తన – రా॥ పుష్పతిలక॥ తా॥ రూపకము.

తెలియనైతినీ నీరూపురేఖ రామ ॥తెలి॥
రామ రామయనుటకిటుల । నామ మెవరు పెట్టినారో
ప్రేమతో నీతల్లితండ్రి లేక । నీదు మామగారో ॥తెలి॥
నిన్ను జూచినట్టి ఘనులు ।ఎవరున్ను తెలుపరైరి
విన్న శృతులు పలుకులన్ని। శూన్యరూపు రామయనుచు ॥తెలి॥
పటమునందు నీదురూపు ।దిట్టముగ ఎటు వ్రాసిరిలలో
పట్టి కాగితం బె కాదు తీర్చినారు ।శిలలు రాము ॥తెలి॥

రామరూపుడన్నతప్పె ।రామనిరూపుడన్నతప్పె
ఏమిలోచదామెమదికి । ఏమనందు తెలుపురామ ॥తెలి॥

ధ్యానజ్ఞానమొసగుమనుచు । దీనుడజీం ధడాఖయిటుల
నిన్నుమొరలిడుచు ధర । సర్దార్నగరమందు నిలచె ॥తెలి॥

14. కీర్తన - రా॥ తోడిమిశ్రిమ తా॥ ఆది.

వేగవేగమె ఇకా । త్యాగికావె ఓమనసా
మురళినాదమువినవె । నీవికా
అందు శబ్దము । వినికనుగొనవ
నీవినీ అననిదే । నేనెటులందును అందును
నీవును నేనును ఒక్కచోనున్నను । నున్నను
అన్నినున్ననెకదా । నరజన్మమెఇక
శబ్దమేమది ఇక తెల్పవ ॥వేగ॥
తొలుకులుకొట్టును । పలుకులు మునుగును।మునుగును
కులుకులు తొలుగును । ప్రేమలువదలును । వదలును
కిలకిలనవ్వులు । కల్లభ్రమలన్నియు
ఎల్లకాలమువుండు నావెన్నెల
అందుశబ్దమువిని కనుగొనవ ॥వేగ॥
ఎందరోపోయిరీ । వుందుమామేమిక । మేమిక
సుందరాకారులు । ముని ఘనజనులిల । జనులిల
ఉండుటకు ఓఅజీం । సర్దార్నగరమందున
ఈ ఆశలు ఇకవీడవా
అందుశబ్దమువిని కనుగొనవ ॥వేగ॥

ఇప్పుడే చేసుకో రామునీ ధ్యానము
తప్పితేమతిస్మృతి వుండునాజ్ఞానము । జ్ఞానము
ఇప్పుడప్పుడెప్పుడో । ప్రాణి వెళ్ళిపోవుట
ఈజన్మిక దొరుకదుసుమా
అందుశబ్దముఏని కచుగానవ ॥వేగ॥

15. కీర్తన - రా॥ మధ్యమావతి తా॥ ఆట.

గీతార్థసారముగ్రోలు । మనసా నీతినూతిలోమునిగితేలు ॥గీ॥
గీతచెప్పినదాత । నెరిగి । భీతితోధ్యానించుచుండు
మతము హిందుమతము మనదిది । సతిసుతాదులనేర్పుచుండు॥
గీతార్థమది భగవద్గీత । మామాత పితరులు చదువలేదా
గీతబోధచేసెనాడు । సత్యమేకద అర్జునునికి
సత్ప్రవర్తనలెల్ల నేర్పి । ఆత్మనాత్మలో చూపెకృష్ణుడు ॥గీతా॥
పదునెనిమిదియునధ్యాయములు । పారాయణము చేయుట ।
మనధర్మములు
వదలకను బహుపదిలముగను । చదువుచుందురు ఘనులు
ఇలలో
ఆదిఅంత్యమధ్యరహిత । మర్మమెరిగిన భక్తులందరు ॥గీతా॥
శివకేశవపరబ్రహ్మ । ఎవరిధర్మమేదియో । నీదుకర్మ
ఎవరు హెచ్చోతచ్చు ఎవరో । ఎవరువచ్చుచు పోవువారలో
ఎవరుఎవరినిపూజచేతురో । ఎవరుఎవరిని కలసికొందురో॥గీతా॥
మత వాదములవన్ని మానీ । ఆత్మనెరుగు । విజ్ఞానముబూని
ప్రతిదినము ప్రణవంబున్ గల । శృతినివినుచు ఆజీము అల్లా
స్థితి నెరిగి సద్గారుజనపుర । జనహితుడు అజీంధడాఖ ॥గీతా॥

16. కీర్తన - రా॥శంకరాభరణం మిశ్రమ తా॥ అడ.

వాదమెందుకయ్యా । పాదమెరుగవయ్యా । క్రోధము వద్దికపో
మనసాశిద్ధుల । సాధులతో ॥వాద॥
నీవు నేనుఎరుగా । మేనువదలితిరుగ । కనుగొన గురువులతో
మనసాత్వరగానీవికపో
జ్ఞానులైనవారలా । ఆత్మనాత్మబోధల । గానవేమోక్షముకై
హరిహరబ్రహ్మను । కూడుటకొరకై । ప్రాకవెత్రికుటికిపై
త్రివేణులమునుగక । మనసాదాటిపో ॥వాద॥
శివశివయని ఓం । నమశ్శివాయయని। సహస్రపురిజేరవెమనసా
అవనిలోతలువ । పలుకతులువై । కారణకర్తహరుడే
సర్వేశుడే అజీము । బ్రోవును । సద్గార్ నగరములో ॥వాద॥

17. కీర్తన - రా॥ కమాచి తా॥ జుల్వా.

ఇదేమదీకదా । సదా శ్రీరామమందిరం
పదేపదే ఓమనసా । అచట భజనచేయుదం ॥ఇదే॥
పొగడుటకును అలవికాదు । దానివందనం
పగలురాత్రి జపమునకది । ఏకాంతస్థలం ॥ఇదే॥
వెలుపలోకవృక్షమున్నది । దానిపై భవం
పూలుపడురంగుల గలది । ఉద్యానవనం ॥ఇదే॥
సాధులంత ఉందురచట । వేసిఆసనం
ఖేదమొదలి రామధ్యాన । మందె అనుదినం ॥ఇదే॥
పాదుతెలియుటకును । గురు । సేవచేయవలె అజీం
ఖేదమొదలి భక్తుడవై । చూడుము నిజమందిరం ॥ఇ॥

18. కీర్తన - రా॥ దేశిమిశ్రమ తా॥ ఆది.

మననియవె । ననుకనుగొనవే । నామొరాలకించవె శ్రీహరీ
నినుతలచెటిజ్ఞానంబొసగుమిక ॥మన॥

మధురమధురమగు। రామునినామా। సారముగోలుటఎటులో
చేరుదునేనెటు తెరలోపలనీ । సదనముజూచుటఎటులో।
నీసదనముజూచుటఎటులో । మదిమైలే । అదిపోదే
మడిగట్టుచునున్నను।శ్రీహరీ।నినుతలచెటి జ్ఞానంబొసగుమిక ॥మ॥

చంచలమొదలీ అచలంబొట । ఏమిటిదో నేనెరుగ ।
పంచాక్షరిమంత్రము । అందునునోట । సాధనజేయుట ఎరుగ।
నేసాధనజేయుట ఎరుగ ।

జ్ఞానినో । నే । నజ్ఞానినో । నే ।
ఈషణత్రయములజిక్కితి । హరినినుతలచెటి జ్ఞానంబొసగుమిక॥

సర్దార్ నగరమువదలిఅజీము । త్రికుటాద్రెక్కుట ఎటులో ।
సహస్రపురమున త్రిలింగములను । దరిశించుట ఇకఎటులో ।
నేదరిశించుట ఇకఎటులో ।

సరగుననీ । దరిజేరే ।
సహాయమొసగవె,శ్రీహరీ । నినుతలచెటిజ్ఞానంబొసగుమిక ॥మన॥

19. కీర్తన-రా॥ దుర్గా॥ తా॥ ఆట.

గోవుమాంసముమనసా తిన్నావా । నీవుసారత్రాగియుసారము
కన్నవ ॥గో॥

గోవుమాంసముతినుచు । సారత్రాగుచు తెలిసిన ।
శివకేశవులధ్యానజ్ఞానంబుగలుగును ।
గోవుక్షీరము పిదికిపిదప । క్షీరమందునతోడుపెట్టి ।
దధిమథించిరవితో వెన్న । తీసెప్పుడము నేర్చినావా ॥గో॥
గురువుపుత్రుడవయ్యి । యున్నావ। వారిఎదురుకర్తముగ మొదుగు-
చున్నావ ।
గురువుఆజ్ఞలోనిలచి । గురుగుట్టు సాధించి ।
సురలాసురులు రుషిమునిజన ఘనులైరి ।
మరువకుండిరి గోవుమాంసము । గ్రోలుచుండిరి సారసారము ।
వారికన్నఅధికమైన । వాడవా ఓ చెరిమనసా ॥గో॥
దాంగభక్తుడవయ్యి యున్నావా । ఇలలోకొంగజపముచేయు-
చున్నావ ।
గంగాయమునలమధ్య । మునిగితేలవుగాని ।
సంగమహేశ్వరము । చేరుట ఎటులనో ।
అంగభంగముచేసినీవు । లింగమూర్తిని జూచుటెటులో ।
భృంగివయ్యి సహస్రకమలము । నందునిలుచుట నీవుఎప్పుడో ॥
పొట్టకొరకై తిరిగేగురువులు । గుట్టుఎరుగరు నీకును తెల్పరు
పట్టుప్రజ్ఞానుండైయున్న । గురువుపాదము .
నోటమాంసము తినుచు । సారత్రాగుట నేర్పును
ఇట్టిధరలో పుట్టితిరిగే । గోవుమాంసము తినుటపాపము
చెట్టుమూలకముల వెళ్లి । సారత్రాగుట పాపమండ్రు ॥గో॥
తర్కవాదములన్నినూనీ । తత్వమర్మంబెరిగినవాడే జ్ఞాని
తుర్కమతమువాడు । అతడు । నామమువాడు

సర్దార్ నగరమందు । ప్రాసెతత్వము యనుచు
మిత్రులందరు శత్రులయ్యి । ముష్టియుద్ధము చేయబోకుడి
గురుకుమారస్వామిబోధ । సారమిటువలె తెల్పెదీనుడు ॥గో॥

20. కీర్తన - రా॥ దేశి తా॥ ఏక.

ఇద్దుగో సోహందండ । కొట్టచూడు । మాయలముండ
పెద్దలన్న బుద్ధిమాటలన్ని రద్దుచేసి
కొద్దికొద్ది సుద్దులు నా । వద్దచెప్పవచ్చినావు ॥ఇద్దు॥
ఉన్నచోటవుండలేవు । అన్నిచోట్ల తిరుగుతావు
అన్నవిన్నకన్నవన్ని । తెలుపుకుంట వురుకుతావు ॥ఇద్దు॥
తలుపుమూసి । చిలుకువేసి । తలుపులోనెయుండుమంటె
తలుపుతీసి బైటవచ్చి । తల్పులెల్ల తెల్పుతావు ॥ఇద్దు॥
హరిభజనచేసెవారి । హృదయమునందుజేరి
పరిపరివిధముల బుజ్జగించె ముండనీవు ॥ఇద్దు॥
ఇట్టిచర్య లొాదలకున్న । పట్టిఅజీం కట్టునన్న
కొట్టికొట్టి తొడ్కతీసి । ఏడ్చినగాని వదలడన్న ॥ఇద్దు॥

21. కీర్తన-రా॥ ఆనందభైరవి॥ తా॥ రూపకము.

ఎటువలెస్తుతిఇంతునిన్ను । కృష్ణా ।
శ్రీహరియనినే ॥నెటు॥

ఇంటిమింటిమధ్యనీవు । దండిపైనగుండుఎక్కి ।
వేడుకలలరగ వీణావాయించుచు ననుగాంచకున్న ॥ఎటు॥
నేనునేను యనెడునాదు । మేనునిన్ను గాంచదేమొ ।
నన్నునీవుగాంచుచున్న । మేను అష్టగించియుండు ॥ఎటు॥

ఒంటి స్తంభపు మేడయందు । రెండు ద్వారములకు మీద ।
జోడుజ్యోతులందు జ్యోతి । వయ్యి నీవు వెలగుచుండ ॥ఎటు॥
భక్తులెల్ల భ్రమసియున్న । ముక్తికాంతను గలసినీవు ।
జ్ఞప్తిమరుపు స్వప్నమందు । త్రికుటాద్రిపై దిరుగుచున్న॥ఎటు॥
నేను మేనువదలులోన । నిన్ను స్తుతిజేయునట్టి ।
ధ్యానజ్ఞాన మొసగజీము । మొరలిడెనిదు ఇటులకృష్ణా ॥ఎటు॥

22. కీర్తన–రా॥ కాఫిమిశ్రమ॥ తా॥ ఆది॥

సాకి॥ కాశిచూచీ । మధురచూచీ । తిరిగితియాత్రలుఅన్ని ।
ఎచ్చటప్రభువు । దొరకక నేను । వచ్చితిహరిననుబ్రోవు॥

చ॥ నీద్వారము నిలచినయోగీ ॥నీద్వా॥
కోరా నేనా తనుమనుధనము । దరిశనమిచ్చి బ్రోవునన్ను॥
మూడుమూళ్ళలోచిక్కి । చూడత్రికుటిఎక్కి ।
సుడిబడుచున్ననునే । సుడిబడుచున్ననునే ।
ఇడపింగళ । ఆ । సుషుమ్నదారి ।
నడుచుచువస్తివిరాట్ । నడుచుచువస్తివిరాట్ ।
కోర నేనాతనుమనుధనము । దరిశనమిచ్చి బ్రోవునన్ను॥
ధర్మకర్మలుచేసి । ధ్యానజపముచేసి
నినుగానకయున్న నే । నినుగానకయున్న నే
దరిశ భిక్షగై కొనిదీక్ష ।
చేసిఅజీముదాస్ । చేసిఅజీముదాస్ ।
కోర నేనాతనుమనుధనము ।దరిశనమిచ్చిబ్రోవునన్ను॥ద్వా॥
దీనబంధువునీవే । దయాసింధువునీవే
దీనశరణ్యుడవు । దీనశరణ్యుడవు ।

దోసిలొగ్గి సద్గురునగరులో ।
మొరలిడుచున్ననురా । మొరలిడుచున్ననురా ।
ఘోరనేనా తనుమనుధనము। దరిశనమిచ్చి బ్రోవుననన్ను॥ద్వా॥

23. కీర్తన-రా॥ మాయామాళవగౌళ॥ తా॥ ఆట.

నిక్కం సద్గురుమంత్రం । తిక్కలేపిన దే ।
సత్యం । ఓంకారంతంబు । బిందై నిల్చిన దే ॥నిక్కం॥
సోహం । కస్త్వం । ఎక్క । ఎర్గిమరువని దే ।
స్పష్టం । చూచిననంటె । తిక్కలేచిన దే ॥నిక్కం॥
నిత్యం । తారకమంత్రం । పఠనచేయని దే ।
సత్యం । చూచిననంటె లక్ష్యాగొట్టిన దే ॥నిక్కం॥
గర్వంబోదలియుధర్మ । కర్మచేయని దే ।
మర్మంబెరుగవు గురువు । శిక్షచేయని దే ॥నిక్కం॥
సర్వం । తారకమంత్రం । భక్తులెరిగిన దే ।
సూత్రం । వేదం । అజేం । అంతు తెలియని దే ॥నిక్కం॥

24. కీర్తన-రా॥ యమునాకల్యాణి॥ తా॥ ఏక.

నీతో తెలిపితి ఇటువలె । నాగతి ।
ననుబ్రోవ వెజననికో । పార్వతి ॥నీతో॥
త్రిమూర్తులలో । నే నెవరిస్తుతించుదు ।
త్రికర్ణశుద్ధిగ । త్రిపురసుందరి । పార్వతి ॥నీతో॥
నీరూపమును । నే నెటుపూజింతును ।
హరిహరయనినే । నెవరికి మ్రొక్కుదు । పార్వతి ॥నీతో॥
సమానులేకద । త్రిమూర్తులందరు ।
ఉమామహేశ్వరి । ఎవరినివదలుదు । పార్వతి ॥నీతో॥

ఓంశబ్దంబున । ప్రసన్నమయ్యెన ।
ఉకార । అకార । మకార । పురుషులు పార్వతి ॥సీతో॥
ముజ్జగములునిను । మొరలిడుచుండగ ।
నిజముగఅజీము । నిరతముసమ్మతి పార్వతి ॥సీతో॥

25. కీర్తన - రా॥ కాఫి॥ తా॥ తిశ్రగతి.

నేనెట్లుందునమ్మా । ఈవూళ్ళో ॥నేనె॥
నాదేమున్నదక్కా । ఈ వూళ్ళో ॥నేనె॥
నానాధుడుండేది । పంచభూతికపట్నం
నవద్వారములబంగ్లా । ఆవూళ్ళో ॥నేనె॥
ఆబంగ్లకుచుట్టాక్కకోటున్నది
నాకోటలో । మధ్యాన బంగ్లున్నది
ఆత్మసాక్షాత్కారమైనట్టి వారంత
ఆత్మనాత్మతోగూడి । నాధునికంటారు। ఆవూళ్ళో॥నే॥
ఆబంగ్లకు । ఆరేసిమెట్లుండు
ఆమెట్లకు । ఆర్వూరు । అధికారులుంద్రు
అమనస్కమైయుండి । అజపగాయిత్రితెలి
జపముజేసెటివారు । ఆవూళ్ళో ॥నేనె॥
ఆపురమందు । ఆర్వూరుచోరులు
పాపకారులు । ధీరులుశూరులు
ఆఆరుమెట్లెక్కి పోయెవారలనెల్ల
క్రిందికిపడద్రోచి । కొట్టుచుండెడివారు । ఆవూళ్ళో॥
నేనెక్కజాలకనమ్మా । ఆమెట్లు
అన్నిఇచ్చట పడుచున్న । ఇకట్లు

ఎన్నాళ్ళు బ్రతికున్న । కొన్నాళ్ళె ఈవూళ్ళో
చేర్చుండినన్నింక। ఆవూళ్ళో ॥నేనె॥

జోడుజ్యోతుల । జ్యోతిఅచ్చట
మూడువేణుల । సంగంబచ్చట
ఆడుచున్నది । హంస। ౨౧,౬౦౦। ఇరువైయొక్క ఆర్నూర్ల
చుట్టాది ఆవూళ్ళో ॥నేనె॥

నేనుండేది సర్దార్ నగరము
నేకోరదే సహస్రారము
నాకేమిభయమింక । గురువుకుమారస్వామి
చూపించగలడజేం । శివలీలనీకింక । ఆవూళ్ళో ॥నేనె॥

26 కీర్తన – రా॥ కన్నడ తా॥ ఆది.

తనతనతనువుల । మనుసుపలికె పలుకుల
వినివినిపీనుల । నవ్వారేజనులిల ॥తన॥

తనతనతత్వమును । తరచిచూడలేక
మానాభిమానమును । తానువీడలేక
నేనెనేననుచుండే । భూతముసోకె
జ్ఞానిని నేననుచు అజ్ఞానిమైపోయె ॥తన॥

జననిజనకులపై । మనసువిసిగిపోయె
ధనకనకాలక్ష్మిపై । ఆశలధికమాయె
మనసా రామయనె । శబ్దమొదలిపోయె
తనకథయేఅజేం । దాస్ ఇటువ్రాసె॥ తన॥

27. కీర్తన – రా॥ ఖరహరప్రియ తా॥ ఆట.

ఏది బ్రహ్మో । బ్రహ్మం । ఏదితత్ । ఏదిత్వం
ఏది తెలుపుమనసా । బుద్ధి ఆత్మచిత్తం ॥ఏది॥

౧ సృష్టికన్నముమున్ను । సృష్టికర్తెవ్వడో
సృష్టిఅయ్యెనపిదప । కానసైతి ॥ఏది॥

ఏది నేనునీవు । ఏదిమనముకాము
ఏది నేనుదీవు । ఏకంబయ్యేస్థళము ॥ఏది॥

౨ సృష్టిసూన్యముకర్త । సర్వంబు సృష్టించె
నిష్ట ఎటులచేతు । ఇష్టముగను ॥ఏది॥

ఏదిస్నానస్థానం । ఏదిధ్యానస్థానం
ఏదిజ్ఞానాజ్ఞానం । ఏదిప్రాణాయామం ॥ఏది॥

౩ దృష్టికిక్కీలీల । విశ్వంబుగనిపించె
అదృశ్యమానని । వలికిరెల్లబుధులు ॥ఏది॥

ఏది ఆఅజపగాయిత్రి । మంత్రం
ఏదిరాకపోకలయందుండె స్థళం ॥ఏది॥

౪ కష్టపడుటేకాని । నీసృష్టి కనుటకు
దృష్టి తెలియకమున్నె । మృత్యువచ్చు ॥ఏది॥

ఏదియోగాగ్నిచే । భస్మమావస్తువ
ఏదియే అంగంపై చేయుదంలేపనం

౫ సృష్టిలయకర్త ప్రభు । విరాట్పురుడవీవె ॥ఏది॥

ఏదిసున్న అర్థం । ఏది ఓంఓంకారం
ఏది శంభుమయం । ఏదిశంఖునాథం

౬ స్పష్టముగనిన్నుధ్యానించె । జ్ఞానమొసగు ॥ఏది॥

ఏది ఆది అంత్యం । ఏది వేదవాదం
ఏది సుశబ్దంబు । ఏదియోనిశబ్దం
ఇష్టమకాకోరికె నెరవేర్చు । ఇదియొనొకటి ॥ఏది॥
ఏది భక్తిభావం । భక్తులకు వదనం
ఏది సత్తుచిత్తు । అజీం ఆనందం
అష్టభాగ్యంబు ఇదెగదా । అజీంధడాఖ ॥ఏది॥

28. కీర్తన – రా॥ కమాచి తా॥ ఏక.

గురువేకదా । గురిచూపెగదా
గురుతులేని ఓనమాలు నేర్పెగదా । హరి ॥గురు॥

గురుగుట్టుఇదీ । జ్ఞప్తివుంచుమది
గురువుగుట్టు కన్నమున్ను । ఓంమేకద । హరి ॥గురు॥

ఓం అక్షరంబిది । బీజాక్షరంబిడి
త్రిమూర్తులకు । జన్మస్థానమెకద । హరి ॥గురు॥

బఅర్ధమే మొఅది । నాఅర్ధమే మొ అది
మః శివయఃకున్ను । సున్నలేకద । హరి ॥గురు॥

పురాతనంబగు । హిందూమతంబిది
పూర్వకాలతరుణమిదియేకద । హరి ॥గు॥

నూమాతపితలంత । మాతాత తాతలంత
నామభజనచేసుకుంటు ! దాటిరేకద । హరి ॥గురు॥

సున్నఅరసున్నఅజీం । వున్నవిసర్గః అజీం
అక్షవిన్న కన్నగురుని ! బోధయేకద । హరి ॥గురు॥

29. కీర్తన - రా॥ కల్యాణి తా॥ రూపకము.

మూడడుగులు । నడువజాల । ఏడుకొండ లెక్కు టెటుల॥మూ॥
తోడుఅయ్యావెంకటరమణ । లాగుకొండలమీదనన్ను॥
మొదలిడగురుబోధచేసె । గురినిలుపుటసాజ్ఞచేసె
త్రికూటాద్రిపై తిరుగుమనుచు । శిరమున తనకరము మోపె॥
దిగువకుదిగివచ్చినపుడు । సొగసగు శృంగాటమధ్య
జగజగజ్వాలజ్యోతి । దిగలొందక రమ్మనెనను ॥మూడ॥
రాకపోకలెరిగించెను । కాకచల్యాలన్ని తెలిపె
ఏకధ్వాంధమది ఇదియని । ఏకమయ్యే స్థళముచూపె ॥మూ॥
అండపిండమనున దేమొ । నిండిన బ్రహ్మాండ మేమొ
ఉండి ఉండలేని దేమొ । దండిరహస్యమును తెలిపె ॥మూడ॥
ధర్మకర్మవదలవద్దని । అధర్మకర్మలొదలుమనెను
మర్మమెల్ల తెలిపెఘనుడు । శర్మకుమారస్వామిగురుయతి॥
వారిశిష్యుడీఅజీము । స్థిరముగ గురుపాదములను
శిరము యురమునిల్పితాను । సర్దార్నగరమందెనిలచె॥మూ॥

30. కీర్తన - రా॥ తోడి తా॥ ఆది.

కారుణ్యాత్మక । పరమపురుష । శ్రీనాయక
కాపాడరారా ॥కారు॥
క్షీరాబ్ధిశయన మురహర
మురళీధర । దామోదర
వేగబ్రోవరారా ॥కారు॥
పరాశరాదిమునివర

పరమోద్ధర । వారిజోదర
దరిజేర్పవేరా ॥కారు॥

సర్దార్ నగరప్రభువర
కరుణాకర । సుగుణాకర
వరదాజీం । భవదూర ॥కారు॥

31. కీర్తన - రా॥ దుర్గా తా॥ ఆట.

తల్లిగర్భమునుండివస్తినీ । ఎల్లజనులకు శరణార్తిజేస్తినీ
అల్లామహాప్రభు । అంతఃకరుణేగానీ
అంతుతెలియనిజన్మ । ఈజన్మసృష్టించె
అంటుఅంటని । ముట్టుముట్టని । ముట్టునిలచియు ముద్దగట్టెను
అట్టిముద్దలో ఇట్టిజన్మ । సృష్టిజేసెను ఈశ్వరుండు ॥తల్లి॥

ఎన్నిజన్మములెత్తివస్తినో । నేనునరుడని ఇలఅనిపిస్తినో
నేనునేననుచుండి । నామేనుఇటువచ్చి
నేనోతానోకానో । తనలోననింకెవరో
ముట్టులోనెపుట్టివస్తిని । ముట్టువెంటనెకట్టితెస్తిని
వట్టిభ్రమలేకాని । మేను । గొప్పమలమూత్రములగుంట॥

ఊచస్థానమెనేననియంటవా । లేకనీచస్థానమెనమ్మియుంటవ
నీచులూచులు అంత । ఏదారివచ్చిరి
ఊచస్థానమొలేక । నీచస్థానమోనీదు
వచ్చినట్టిదె నీచస్థానము । మెచ్చుచుంటివి మోహమునను
హెచ్చుతచ్చుఇందు ఏదో । చూడు జ్ఞానివై అజీము॥తల్లి॥

22. కీర్తన - రా॥ పూర్ణకాంభోజి తా॥ ఏక.

విడ్వాపురో । ఆశలన్ని । నెరసినకాని వెంట్రుకలన్ని
గడిచెఅరువదిఐదేండ్లు । ఈడ్చుచున్న నరములన్ని ॥విడ్వా॥
రక్తమంత క్షీణమాయె । శక్తి అంత తగ్గిపోయె
జ్ఞప్తిలేకుండనాయె । వణకుచున్న అంగములన్ని ॥విడ్వా॥
కండ్లుకానరాకుండాయె । పండ్లుకొన్ని వూడిపోయె
గెండునొప్పులధికమాయె । పీడిస్తున్నరోగములన్ని ॥విడ్వా॥
రామారామయనుటరాదు । తామసంబు తగ్గిపోదు
మమత్తై తెలేనేలేదు । భ్రమలెక్కువాయెఁకొన్ని ॥విడ్వా॥
లొట్టలైనదౌడలమీద । సొట్టసొట్ట ముడతలన్ని
గట్టిగానె సబ్బురుద్ది । పెట్టుకున్న మెర్గులన్ని ॥విడ్వా॥
సాధుసత్పురుషులతో । వాదుచేయవలదు అజీం
బీదసాదసజ్జనుల । తగులునీకు హత్యలన్ని ॥విడ్వా॥

33. కీర్తన - రా॥ ముఖారి తా॥ త్రిశ్రగతి.

బిక్షమొసగుమా । పక్షివాహన। శేషశయన। కుక్షినింపుమా॥
బిక్షమడుగవచ్చియున్న । బిక్షగాని తప్పులెన్న
రక్షకులన్యాయమౌన । శిక్షచేయపూనియున్న
మి. బిక్షంబడిగిననాపై । దీక్షణమొందకుకృష్ణా
శిక్షకుబద్ధుడనేనా । పాండవపక్షపుకృష్ణా ॥బిక్ష॥
ధనముఁబల్లను । ఘనముగాను ధాన్యమివ్వ । నిన్ను వేడను
ధనధాన్యములివ్వ నన్ను । ధనికులు పెక్కండ్రుయున్న
నేనుఒకటికోరియున్న । మనసుననిను నిలుపుమన్న

మి. ధ్యాన్నమునిను నేజేసెటి । జ్ఞానంబొసగుముకృష్ణా
మానాభిమానమునీదే । నాదిదికాదికకృష్ణా ॥బిడు॥
నిన్ను విడువను । ఎన్ని ఇడుములొబడినను । నీదు పదము
లొదలను

దీనుడనై నేనజీము । మనసులున్నవన్నియన్న
దీనపోషనీతో నేను । మనవిఇటులచేయుచున్న
మి. మూడుయవస్థలయందున నీవె । మెలుగుచుండ వెకృష్ణా
జోడుగనుండె జ్యోతులమధ్యన । వీణాగానముచేయవె
కృష్ణా ॥బిడు॥

34. కీర్తన – రా॥ భీంపలాన్ తా॥ ఆది.

గురువుబోధచేసెగ । కోర్కెనెరవేర్చగా
తారకమంత్రప్రభావము తెలిపి । తరించెమార్గముచూపెగా
ఓ॥ వెర్రిమనసావింటివి । కంటివి । చంచలమొదలగరాదా॥
చంచలమొదలగరాదా ॥గురు॥

ఒకటిరెంటిమూటిని । ఏకముచేసివాటిని
రాకపోక ఆశలొదలి ।ప్రాకుత్రికూటము సూటిని
ఓ॥ త్రివేణిసంగమ మైదవరంగము । మనసాదాటగరాదా
మనసా దాటగరాదా ॥గురు॥

ఆమవస్కంబని వొల్లెదవు । ఆత్మశుద్ధిగ జేయవు
ఆత్మానాత్మవిచారణజేసి । అంతరాత్మనుకానవు
ఓ॥ సత్వరజస్తమ । త్రిగుణాత్మవునై । దుర్గుణమొదలగరాదా
దుర్గుణమొదలగరాదా ॥గురు॥

ధర్మకర్మలుమానియు । అధర్మకర్మలు బూనియు
నాదుబిందుమర్మంబెరుగక । అధముడవై పోయెవు
ఓ॥ స్వప్నసుశుప్తిజాగ్రితవస్థలో । మేల్కొతో కుల్కొగరాదా
మేల్కొతో । కుల్కొగరాదా ॥గురు॥
ద్వైతాద్వైతము రెంటిని । ముద్రాసనలు అన్నిటిని
ఊర్ధ్వముఖమై అజీమువుంచె । నాదంబినవచ్చంటిని
ఓ॥ అచలసమాధి నిశ్చలతత్వము । గురువుగుట్టిదికాదా॥
గురువుగుట్టుదికాదా ॥గురు॥

35. కీర్తన – రా॥ ఝుంజూటి తా॥ ఆట.

ఎవరంటెనేమి । ఎవరనకుంటెనేమి
అంటుండుమనసా । నేవింటుంట ఓం ॥ఎవ॥
రమ్మంటెవస్తుంట । పొమ్మంటె పోతుంట
రాకపోకలఅంటి । అంటుండు ఓం ॥ఎవ॥

వట్టిమూర్ఖుడనేను । అట్టిట్టుతిరిగితె
పట్టికూర్చునబెట్టి । అంటుండు ఓం ॥ఎవ॥
సృష్టిసూన్యముముందె
సృష్టి ఓం అయివుండె
సృష్టి తనలోదాచుకొనియుండె ఓం ॥ఎవ॥
పుట్టిరి ఓంయందు । విష్ణు ఈశ్వరబ్రహ్మ
సృష్టికెల్లను బీజమన్నారు ఓం ॥ఎవ॥
అంటుండు ఓంఅజీం । వింటుంట ఓంశబ్దం
ఝంటభృకుటిమనకు । అంటుండు ఓం ॥ఎవ॥

36. కీర్తన - రా॥ కాంభోజి తా॥ ఏక.

వాడేదూదేకులోడు చూడరన్న
వాడుమాయకాయలున్న । పత్తిఏకునన్న ॥వాడే॥
వాడుకూడ మానవుడు । వానికులముపింజరోడు
వానిపేరు వినరన్న । జ్ఞానిధ్యాని శిద్దయ్య ॥వాడే॥
దండివంచి సింగిడిచేసి । రెండుప్రక్కలసరిచేసి
వడిరెండుత్రాళ్ళుగట్టి । మూడుఏకము జేసినవాడు ॥వాడే॥
పత్తితీసి చూచిబాగ । విత్తులెల్ల తీసివేగ
శక్తిగల్లగిరకయందు । కిరూకిరూన త్రిప్పెవాడు ॥వాడే॥
తొమ్మిదితోరలతడక । నెమ్మదిగా ఆసనమేసి
దుమ్ముగల్ల పత్తినెల్ల । దుమ్మూదులేపెటివాడు ॥వాడే॥
సిక్కమైనముద్రపట్టి । చక్కగనేకూర్చుండి
దృక్కుపై నెలత్యముంచి । నిక్కినిక్కిచూచెవాడు ॥వాడే॥
నారాయణనరముమీద । పరబ్రహ్మపిడిచేత
వరుసతోడదెబ్బకొట్టి । హరిఓంశబ్దంవిన్నవాడు ॥వాడే॥
ఏకినంతదూదితీసి । ఏకులొక్కరాసిచేసి
శోకములేనిరాట్నం । గురువుకుమారస్వామి
గురిచూపినట్టితత్వం । పరమభక్తులకెల్ల అజీం
దాసుడై విన్నవించే ॥వాడే॥

37. కీర్తన - రా॥ కీరవాణి తా॥ రూపకము.

వినునటమది నాదుకృష్ణా । విన్నవించు నీదుమురళి ॥విను॥
కనులకును కానరావు । ఎన్నడైనచిన్నికృష్ణ

గోవర్ధనగిరినెత్తియు కృష్ణ । గొల్లలగోవులగాచినకృష్ణ
ద్రౌపతి మొరవిని । సభలో । వలువలొసంగినకృష్ణ ॥విను॥

కనివిననిదిపదవినీదు । కనుగొనుటెటునేనుకృష్ణ
కనుగొనునది అననేరదు । అనునదికనతరమకృష్ణ
తేరలో మొరలునువినెదవు కృష్ణ । తెరవదలికఇటురాగదెకృష్ణ
హరికరివరదుడవైతివి । మకరినిద్రుంచియు కృష్ణ ॥విను॥

ఘనులగుమునిరుషులందరు । నిన్ను స్తుతిఇంచిరట
ఎన్ని ఇడుములైనబడిరి । నిన్ను గానరైరికృష్ణ
ద్వారకపురమునివాసివికృష్ణ । తరమానిను కనుగొనుటకుకృష్ణ
అరమరలేక అజీముకు । వరములొసంగవెకృష్ణ ॥విను॥

38. కీర్తన రా॥ భీంపలాస్ తా॥ ఆది.

గమనించిచూడుమనసా । ఘటమందు ఓంశబ్దం
అమనస్కమైతెమనసా । ఘటమందు ఓంశబ్దం ॥గమ॥

పాటించిచూడునీవు । సాటెంచువాడుఎవడు
నాట్యంబాపాటగీతొ । ఘటమందు ఓంశబ్దం ॥గమ॥

సృష్టేమిలేకమున్ను । సున్నొక్కటుండె ననిరి
సూత్రింబుగనిన ఘనులే । ఘటమందు ఓంశబ్దం ॥గమ॥

సృష్టించెఈశ్వరుండు । సున్నందు ఓంశబ్దం
సృష్టిత్రిమూర్తులైరి । ఘటమందుఓంశబ్దం ॥గమ॥

అన్నిటికిబీజమైన । ఓం అక్షరంఅజీము
ఉన్నంతవరకు ప్రాణి । ధ్యాన్నించు ఓంశబ్దం ॥గమ॥

39. కీర్తన - రా॥ బెంగాల్ తోడి తా॥ ఆట.

నాతిరాపఖ్యాతిరా । అది నూతిలో నెయుండురా
నీతికన్యకుమారి సొగసులో । హాయలుమీరియుండురా॥నా॥
రాదురా ఎటుపోదురా । అదినీటిలో నెఈదురా
సాధుమునిఋషి కోట్లజీవుల । సుఖములిచ్చుచుండురా ॥నాతి॥
నల్లరూపుది మెల్లచూపుది । తెల్లరేఖలుగలదిరా
కొల్లగనుజగమెల్ల చూచుచు । వలపుచూపుచుండురా ॥నా॥
బోటిసూటికవాటమందున । నేటుగా నిలచుండురా
సాటివారలతోటి కులుకుచు । మాటలాడుచుండురా ॥నాతి॥
యోగినీ । అదిజోగినీ । అధిభోగినీయైయుండురా
రాగద్వేషులభోగినియున్నె । వారికాగిటయుండురా ॥నాతి॥
నారిరాసంసారిరా । హరిధ్యానవతిఆచారిరా
మేరుగిరి ఇరుప్రక్కలందు । అజీనుచూచుచుయుండురా॥నా॥

40. కీర్తన - రా॥ హరికాంభోజి తా॥ ఏక.

ఓరోరి ఓడోడ । ఓడింక దాటించు
ఓరోరిఓడబాబు । ఆవలింక దాటించు ॥ఓరో॥
మూలధారముమీద । ముద్దుగా నెనడిపించు
మూలమెరిగి మేలికతో । చక్కగా నెనడిపించు ॥ఓరో॥
బ్రహ్మాధారమీద । బెరబెరఎక్కించు
బ్రహ్మాండమైనజలము । నుండి వేగదాటించు ॥ఓరో॥
అబ్బరోరబ్బఇది । మణిపూరకంబంట
గెబ్బరోరి తెడ్డేసి । అనహతంబుతాకించు ॥ఓరో॥

అనహాతంబువదలి వేగ । ఈశ్వరునిగుంటకడకు
తనువుమనువుతోడఓడ । జీవిగడ్డదాటించు ॥ఓరో॥
పురము జేరిగృహామునందు । హరిపూజచేయుటకు
మొరచేయుచున్నడజీం । ఓడవొడ్డుతాకించు ॥ఓరో॥

41. కీర్తన – రా॥ దేవక్రియ తా॥ తిశ్రగతి.

దొమ్మరాటఆడాలెరా । ఓదొమ్మరోడ ।
గడెఎక్కిచూడాలెరా ।
దొమ్మరాటఆడుటకు । రొమ్ముబలమెసెయ్యాలె ।
డమ్ముడమ్మునడోలికొట్టి । కేక వేసిఎగురవలె ।
అంగభావమెరుగాలెరా ।
ఓదొమ్మరోడలింగమునెచూడాలెరా ॥దొమ్మ॥
గడెనుధరణిమీదపెట్టి । వడిమూడుతాళ్లుగట్టి ॥
కుడిఎడమకువరగనివ్వక । తొడపైనెచెయ్యితట్టి ।
చంగూనఎగురాలెరా ।
ఓదొమ్మరోడ । సంగతేమొఎరుగాలెరా ॥దొమ్మ॥
క్రిందడోలుకొట్టుచుండ । పొందుగానెమీదికెక్కి ।
అందరికినిఆటచూపి । ఆనందమొందచేసి ।
భృంగివలెయుండాలెరా ।
ఓదొమ్మరోడ । సంఘమునెవీడాలెరా ॥దొమ్మ॥
దిగువకుదిగివచ్చినపుడు । బిగపట్టిత్రాళ్లకపుడు ।
ఎగదిగకనుచూడకపుడు । జిగిజిగిజవ్వాడెజ్యోతి ।
వొంగివొంగిచూడాకురా ।
ఓదొమ్మరోడ । భంగమయ్యిపొయ్యేవురా ॥దొమ్మ॥

దొమ్మరికినిదొమ్మరాట । సమ్మతిపిల్లలకాటపాట ।
నెమ్మదిగాదుఇల్లలోఅజీం । నీదుపాటమాటఝూట ।
గంగలోనేముంచాలెరా । ఈపాటమంచి ।
సంఘములోవుంచాలెరా ॥దొమ్మ॥

42. కీర్తన – రా॥ సురట తా॥ ఆది.

సాకి॥ రామునికథా । ఆత్మలోయున్నదీ ।
వీనులవినవదిఏలా । మనసా ॥రాము॥

పల్లవి॥ మనఆత్మనుఘటమునమరచీ । ఆరామునివెతకుటఏలా।
రామునిధ్యానముచేయకమనసా । రామునిశోధనలేల ।
కామితఫలము । నిష్కామఫలితము ।
తామసగుణమునకానకజీము ।
నామరూపగుణరహితునివిడచి । నాశనమయ్యేవేలా।
మనఆత్మనుపీడవోయి । మనసాభ్రమలు ॥రాము॥

43. కీర్తన – రా॥ నాదనామక్రియ తా॥ ఆట.

వినవప్ప । శివశంభులింగా । నీవువినకున్నవినరేమి ।
పార్వతీ । గంగా ॥విన॥
నిరతమునినునమ్మినాను ।
నీస్మరణజేసెటిజ్ఞానంబొసగుమన్నాను ॥విన॥
మనసునిల్వదునిల్పులింగా । నామనసందునీవన్న ।
నిలిచుండులింగా ॥విన॥
వెండికొండనుఎట్లుచూతు ।
ఈకండ్లచూపులో చూపుకొంతనిల్వాదు ॥విన॥

త్రికుటాద్రిననుజేర్చులింగా ।
ఆత్రివేణిసంగముదాటించులింగా ।
ఎటువలెపూజింతునిన్ను ।
నాఘటమందుఎచ్చోట గన గొందునిన్ను ॥విన॥
అభిషేకమెటుచేతులింగా ।
నాకభయమిచ్చియుబ్రోవు నాభావలింగా ॥విన॥
త్రిగుణాతీతుడవయ్యానీవు । మాత్రిగుణాత్మఆత్మపై ।
నిలచియున్నావు ॥విన॥
భక్తవత్సలమూర్తిలింగా । నీభక్తిఅజీముకు ।
జ్ఞప్తివుంచులింగా ॥విన॥

44. కీర్తన – రా॥ కాంభోజి తా॥ ఏక.

ఏడుకొండలమీద । వెంకటేశ్వరుడున్నాడు ।
చూడపోదముపాండి । మమ్ములరమ్మన్నాడు ॥ఏడు॥
ముడుపులన్నియువెంటకట్టుకరమ్మన్నాడు ।
ముడ్చిపెట్టెలోపెట్టి । మరిచిరావద్దన్నాడు ॥ఏడు॥
గల్లలోవేసినడబ్బు । తియ్యవద్దంటన్నాడు ।
గల్లవాడినవారు । వడ్డిఇవ్వండన్నాడు ॥ఏడు॥
వట్టిమ్రొక్కులుమాకు । మ్రొక్కవద్దంటన్నాడు ।
కట్టిముడుపులుపెట్టి । మ్రొక్కులుమ్రొక్కండన్నాడు ॥ఏడు॥
రెండుపట్టాలదారి । నడచిరమ్మంటన్నాడు ।
దండిగుండ్లనుదాటి । తిరుపతిరమ్మన్నాడు ॥ఏడు॥
ఏడుకొండలమీద । సూటిగరమ్మన్నాడు ।
జోడుజ్యోతులపైన । తానువుంటనన్నాడు ॥ఏడు॥

నిలచిభక్తులమది । యందెవ్వుంటనన్నాడు ।
పిలచెవారితో అజీం । పలుకుచుంటనన్నాడు ॥ఏడు॥

45. కీర్తన – రా॥ హిం॥ తోడి తా॥ రూపకము.

తగనిదిమదికిదిరోగము । తగులబెడితివయ్యాగురుడ ॥తగ॥
తగులుకున్నదయ్యామదికి । సొగసగుఓంభూత మొకటి ।
ఇగతాళనుపత్రిభువరనే । పగతీర్చుకోవయ్యానీవు ॥తగ॥
బాగుగ జెపితివిమంత్రము । వేగ మెపారెను దేహము ।
వాగుచునున్నది । ఘున్నన । దాగుదునేనిక నెచ్చట ।
నిగనిగ మొగమునుపిల్చెను । ధగధగమండెనుకన్నులు ।
తగునాఇటువలెపాస్యముచేయుట ।
మగువలుచూడగఇలలో । గురువరా ॥తగ॥
ఆరిటిబంధనచేసియు । చోరులవేరుగదీసియు ।
శూరులమువ్వురినిలిపియు । తిరుగుటనేమముచేసియు ।
అరమరలేకఅజీముకు । వరమునొసంగినవారే ।
అరుదాబిరుదిదిగురువరా ॥తగ॥

46. కీర్తన – రా॥ హిం॥ తోడి తా॥ ఆది.

మనమదిశ్రీహరిగదిరా । సుజ్ఞానులకే తెలియునురా ॥మన॥
తానేఆత్మా । తాపరమాత్మ । తానేతత్వాతీతప్రభురా॥మన॥
ఇంటికిమింటికిసూత్రధారి । జంటబాయకనుందునురా ॥మన॥
స్వష్టానిష్టాచారములేనిదే । దృష్టికిదెలియదుమహిమంత॥మన॥
తనుమనుధనముల । ఆశలోచిక్కి । జన్మవృధాఅజీం ।
గడ్డచెనుఅంత ॥మన॥

47. కీర్తన - రా॥ బేగడ తా॥ ఆట.

గరుడపక్షినికానకున్నావు । ఓగారడ్డోడ ।
పాములనుఆడించుచున్నావు ॥గరు॥
అరుదుగనునీనాగస్వరమును ।
మురియుచునువాయించుచున్నవు ।
నరులకెల్లనుఆటచూపుచు ।
పురముపురమునుతిరుగుచున్నవు ॥గరు॥
పుట్టలోపలవుండెశేషుల । పట్టిబుట్టిలోకప్పియుంచియు ।
అట్టునిట్టులకదులనివ్వక । పొట్టనింపుకొనుచునున్నవు ॥గరు॥
కన్ను చెదిరితె నిన్నుకరుచును ।
కన్నునిలిపియు చూచుచుండుము ।
చిన్నగిటుఅటువూగుచున్నవి ।
ఎడమకుడికవి భుస్సుమనుచును ॥గరు॥
ఏడుకొండలుదిరిగి దినమును । జోడుబాయకవుండెశేషుల ।
తోడుచేసుక వేడ్కచూచుచు। ఎంతయోఆనందమందెడు॥గరు॥
పనికిమాలినపాములనుకొని । పాలుపొయ్యక పెంచుచున్నవు ।
ఘనముగనుపశుపతియు మెచ్చిన ।
శిశువులనియును తెలియలేకను ॥గరు॥
నాగస్వరము వాయించుచున్నవు । నాదమింక అజీముఎరుగవు ।
వేగగురువును ఆశ్రయించియు ।
గుట్టుఏమో తెలుసుకొమ్మిక ॥గరు॥
ధరణిసర్దార్ నగరపురవర । సంతలోసేతిరుగుచున్నవు ।
ఘరభియాశివనామస్మరణ । పరులనుధూంభించుచున్నవు॥గరు॥

48. కీర్తన - రా॥ కేదార తా॥ ఏక.

ఎప్పుడంటప్పుడే । గప్పగప్పకొట్టుడే ।
చప్పుడింకెవ్వరన్న । సిగ్గైతదప్పుడే ॥ఎప్పు॥
రెప్పముయ్యనివ్వడే । గొప్పదాంగలింగడే ।
ముప్పాయెఇంటికీడు । పట్టబోతెదొరుకడే ॥ఎప్పు॥
చప్పుడొచ్చినప్పుడే । చప్పుఁతోవినడే ।
చెప్పనోరురాదుగాని । నిక్కినిక్కిచూచుడే ॥ఎప్పు॥
తప్పిపోనివ్వడే । అప్పసోహమంటడే ।
రప్పరప్పనెత్తికొట్టి । చెప్పకుండవురుకుతాడే ॥ఎప్పు॥
తప్పుమందిదెంచుడే । తప్పుతనదెరుగడే ।
తప్పులన్నిమన్నించ । అజీమున్నదొక్కడే ॥ఎప్పు॥

49. కీర్తన - రా॥ కాంభోజి తా॥ తిశ్రిగతి.

పంఢరిపురముకె బండోడ। బండింకకట్టోయిబండోడ ॥పంఢరి॥
మెండైనరెండెడ్లుబండోడ । బండికికట్టోయిబండోడ ॥పంఢరి॥
రెండుపగ్గాల్ పెట్టి । ఎడ్లకొమ్ములుకట్టి । రెండెడ్లమెడమీద ।
కాడిబిగ్గరకట్టి । రెండుపగ్గాల్బాగ । చేతఅమరబట్టి ।
రెండెడ్లగుమ్ములమధ్య । దృష్టినిపెట్టి ।
విఠల్ విఠల్ యనుచుమమ్ము ।
పంఢరిజేర్చోయిబండోడ ॥పంఢరి॥
కొండగుహాల్దాటి । మూలధారంబెక్కి । దండిగుండ్లనుదాటి ।
బ్రహ్మాధారంబెక్కి । బంకసెల్లకొట్టోయి । బండినొగలనెక్కి ।
కండ్లుమూయకచూపుచూడోయి ।

ఇగనిక్క । విఠ్ఠల్ విఠ్ఠల్ యనుచు ।
మమ్ము । పంఢరిజేర్చోయి । బండోడ ॥పంఢరి॥

ఈరెంటిపై యెక్క । మిట్టయున్నదిచూడు ।
దారిచుట్టుతిరిగిపోవుచున్నదిచూడు ।
పేరైనమణిపూరకము । వున్నదదిచూడు ।
చోరులాగ్గురుయుండె । స్థళమైయున్నదిచూడు ।
విఠ్ఠల్ విఠ్ఠల్ యనుచుమమ్ము । పంఢరికెజేర్చోయి ।
బండోడ ॥పంఢరి॥

దాపటోల్పటిఎడ్లపగ్గాల్బిగ్గరపట్టి ।
మాపటికవహోతమువద్దఎడ్లనుకట్టి ।
మాపేవిశుద్ధము । మార్గముకనిపెట్టి ।
ఓపికతోబండి । ఆగ్నేయమునకొట్టి ।
విఠ్ఠల్ విఠ్ఠల్ యనుచుమమ్ము। పంఢరిజేర్చోయిబండోడ॥పంఢరి॥

ప్రొద్దుపొడువకముందు । గంగాయమునాయందు ।
ముద్దుగాస్నానముచేయించినీవందు । దిద్దితిలకమునొసట ।
బండికట్టీముందు । సద్దుచేయకభజన । చేయుచుగుడియందు ।
విఠ్ఠల్ విఠ్ఠల్ యనుచుమమ్ము । పంఢరిజేర్చోయి ।
బండోడ ॥పంఢరి॥

పుండరీకాక్షునిపూజనచ్చటచేసి ।
పిండివంటలతోటినైవేద్యమునుజేసి ।
రెండుజ్యోతులునిల్పి । హారతియునుచేసి ।
దండిగుహాలాదారి । అజీము వేంచేసి ।
రాండిసర్దార్ నగరమునకు । మళ్లిపోదముబండోడ ॥పంఢరి॥

50. కీర్తన - రా॥ కన్నడ తా॥ ఆది.

ఘనఘనారణ్యాముల । జనసిసీతవడ్చుల ।
వినివినిమృగముల । జనని జేరెవగపుల ॥ఘన॥
తనపాప్తంబును । తా । దూరుకొనుచుసీత ।
కాననములోనేలబడి । ఏడ్చుచుండెసీత ।
తనపతిశ్రీరాముడే । తనకుశత్రుడాయె ।
తనమరదేలక్ష్మణుడు । కానలోదలిపోయె ॥ఘన॥
రజకునిమాటవిని । రాముడిటులచేసె ।
నిజమోకల్లయోబ్రహ్మ । నొసటఇటులవ్రాసె ।
ప్రజలయందురామసీత । రద్దిఅయ్యెపోయె ।
కుజనులకు । సుజనులెల్ల । శిరమువంచనాయె ॥ఘన॥
వెతకివెతకిలంకజొచ్చి । నన్నుతెచ్చిరామ ।
సతిపై ఇటునిందమోప । న్యాయమేనరామ ।
క్షితిలోఈసీతబ్రతుకు । వ్యర్థమైపోయె ।
పతివదలినసతికిఇక । చావురాకపోయె ॥ఘన॥
దశరథమహారాజునకు ।, కోడలయ్యెనేను ।
దశదిశలందుప్రఖ్యాతి । అయ్యెనేను ।
కుశలమెరుగరామ । నా । శోకమధికమాయె ।
దశలున్నకర్మనా । చేతచేయనాయె ॥ఘన॥
మృగములుజగదీశ్వరునికి । ప్రార్థనలుచేయగా ।
జగధీశుడుమృగములకు । ఆజ్ఞనపుడునొసగగ ।
జగతేలెసీతమ్మకు । మాటపలుకులాయె ।
తెగతెగమృగములు । బాగచెలిమిఆయె ॥ఘన॥

శోకమేలనమ్మనీవు । లోకమాతవమ్మా ।
శుకపికరవములిని । పండ్లుభుజించమ్మా ।
ఏకచక్రవర్తిగృహము । నీగర్భమాయె ।
సకలబాధలుఇక । నిన్నువదలిపోయె ॥ఘన॥
వాల్మీకాశ్రమమునకు । పోవుదమేతల్లీ ।
కాల్బలములుమృగములెల్ల । వెంటవచ్చుతల్లీ ।
నిల్వవలదునీకు । నవమాసములైపోయె ।
లోకమేలెపుత్రుడుఇక । నీకుకల్గనాయె ॥ఘన॥
లెక్కలేనిమృగములెల్ల । దారివూడ్చుచుండె ।
చక్కగఆమార్గమున । సీతపోవుచుండె ।
గ్రక్కునవాల్మీకముని । దరిశనంబాయె ।
నిక్కముగమునికిసీత । కూతురైపోయె ॥ఘన॥
సీతామృగములకథ । బుధులతోవినిఅజీం ।
శక్తికొలదికీర్తనవలె । వ్రాసెదీనుడీఅజీం ।
సీతాపతిరాములకు । వ్రాతతప్పదాయె ।
కథసర్దార్‌నగరమందు । జనులుచదువనాయె ॥ఘన॥

51. కీర్తన – రా॥ దర్బార్॥ కన్నడ మిశ్రిమ తా॥ ఏక.

సాకారమేసంపూర్తై । నిరాకారమైనిలుచునురా ॥సా॥
ఆకారమేఓంకారంబై । త్రిలోకములుసృష్టించెనురా ॥సా॥
సాకారంబెనిరాకారమై । నిరాకారమెఓంకారంబై ।
అకారఉకారమకారమనునది ।
మూడక్షరములుముల్లోకంబై ॥సా॥

నిరాకారమునఓంఉత్పత్తై । త్రిమూర్తులయ్యెత్రిలోకమయ్యె ।
త్రిశబ్దకర్త త్రిగుణాతీత । సర్వముతానెనిండియుండగ ॥సా॥

కన్నులుచూచుచువీనులువినుచు ।
జిహ్వాతోబల్కుచునాసికపీల్చుచు ।
అన్నిటతానే । అన్నియుతానై ।
వున్నవిరాటుదెలీలని తెలియగ ॥సా॥

ఊపిరుండగపాపిజీవుడ । రాపుజేయకగురుకడజేరిక ।
నీవేదిక్కని వేడుఅజీముకు ।
తావుననిలుపునుమనుసుకునిక్కము ॥సా॥

52. కీర్తన – రా॥ కేదారగౌళ తా॥ రూపకము.

ఆత్మసాక్షాత్కారమైన । వారేధన్యులు। నిజముగజగమున॥ఆ॥

ఆత్మసాక్షాత్కారమయ్యి । అంతరాత్మనెరిగితిరిగి ।
పరమాత్మునిధ్యానించెటి । వారే । ధీరులు । శూరులు ॥ఆ॥

మూలధారమూలమెరిగి । బ్రహ్మాధారమీదవెడలి ।
మణిపూరకమందుమునిగి । తేలినవారే । పుణ్యులు ॥ఆ॥

అందుపైవిశుద్ధమెగరి । ముందుదారిసూటిఎరిగి ।
పొందుగానుఈశ్వరునకు । వందనమందురుభక్తులు ॥ఆ॥

ఆగ్నేయమెగసిపిదప । సుజ్ఞానపుత్రికుటిజేరి ।
స్వప్నలోఆత్రిపురహరుని । తిరిగినవారేయోగులు ॥ఆ॥

పిల్లలాటకాదజీమది । అల్లమహాప్రభులీలచూడు ।
యుల్లమందునగనితత్వము । త్వంపద । తత్పదమెరుగుట ॥ఆ॥

53. కీర్తన - రా॥ భీంపలాస్ తా॥ ఆది.

అలంపూరుఇదేకదా । చాలప్రఖ్యాతాయెగద ।
బాలాబ్రహ్మేశ్వరస్వామిగుడి । మహాస్థళంబని తెలిసెగద ।
ఓ॥ అంతర్ గంగా । జ్యోతిర్లింగ । మనసా । చూడగరాదా ।
దక్షిణకాశిదిగాదా ॥అల॥

హిందుసహోదరులందరు । పొందుగ ఇచ్చటవచ్చెదరు ।
అందరుబ్రహ్మేశ్వరస్వామికి । పూజలుభక్తితోచేసెదరు ।
ఓ॥ ఇచ్చటఅంబాజోగుళాంబ । మనసాచూడగరాదా ।
దక్షిణకాశిదిగాదా ॥అల॥

తూర్పునతుంగభద్రనదీ । పడమటఅలంపురంబది ॥
ఉత్తరకున్నది । కుడెల్లి సంగము । దక్షిణకున్నదిఅదేనది ।
ఓ॥ త్రివేణిసంగముఅందేలింగము । మనసాచూడగరాదా ।
దక్షిణకాశిదిగాదా ॥అల॥

త్రికర్ణశుద్ధిగ జేయవు । త్రికుటాద్రెక్క నేర్వవు ।
త్రికాలసంధ్యజేసెవుపము । గురువుతోమనసానేర్వవు ।
ఓ॥ గంగాస్నానము । చేసెస్థానము । తెలుసుకమునుగగరాదా
పాపనాశిదిగాదా ॥అల॥

ఎంతపుణ్యస్థళంబిదీ । వేదాంతరహస్యము తెలుపునది ।
చింతలోదలేకాంతములుంటె । జ్యోతిజ్వాపులింగమది ॥
ఓ॥ చంచలమనసా । అచలంబై తె । నిశ్చలతత్వముగాదా ।
శివశివయనుకొనరాదా ॥అల॥

మహాశివరాత్రి శుభదినము । బ్రహ్మేశ్వరనిరతోత్సవము।
జిహ్వా తెలిపినవైభవముంటె । చూచెవారికిఆనందం ।

ఓ॥ అజీంధడాఖ్రవ్రాసినపాట । నిజమగుతత్వముగాదా ।
సుజనులుచదువగరాదా ॥ఆల॥

54. కీర్తన – రా॥ శంకరాభరణము తా॥ ఆట.

తారకమునాల్గక్షరములన్నా । ఈతారకామృత ।
సారమేఇకగ్రోలవలెనన్నా ॥తా॥
తారకములనెఅక్షరములు । నాల్గునిజమనిచూడుమనసా ।
మీరకనుగురువాజ్ఞపీటిని । నమిలిసారముమ్రింగుమనసా॥తా॥
తాకుమొదటనెవిరచికొరకి । రాకుపిదపనమిలిచూచి ।
కాకుకుడిచినపొట్టనిండును । మాలోమునిగిలైముక్తుడన్న॥తా॥
తారకంబనెఅక్షరంబులు । అర్థమెరుగుటకష్టతరము ।
తారకమునుతరించెమార్గము । గురువుతోఇకనేర్వుమన్న ॥తా॥
మాటిమాటికితారకంబనే । మాటకోటలుదాటుచున్నది ।
తాటిచెట్టుప్రమాణమెగిరిన । సూటిగానమనసవన్న ॥తా॥
తారకముతరించలేక ।. దూరుచుండుఅజీముమనసుకు ।
తారకమునుతరించెవారి । పాదములకుమ్రొక్కుచున్న ॥తా॥

55. కీర్తన – రా॥ కమాచి మిశ్రమ తా॥ ఏక.

రాండీరాండీఅందరము । రాములభజనచేయుదము ।
మనసేమనదీమందిరము । భక్తితోభజనచేయుదము ॥రాండీ॥
సోహంకస్త్వంబరయుదము।సోహంవింటుఅంటుందాము॥రాం॥
కుడిఎడమలకుతిరుగుచును। మూడువేణులతోగూడుదము॥రాం॥
తాఎచ్చటనోమాఎచ్చటనో।రహస్యమెరగిరమింతాము॥రాం॥

రాగము తాళము చిటికెలను ।
బాగుగ వాయించుచు వ్రసంగము ॥రాండీ॥
ముక్తిమార్గంబిది యెఱజీం । శక్తితో నడచుచు పోవుదము ॥రాం॥

56. కీర్తన – రా॥ యమునాకల్యాణి తా॥ జల్వ.

నేనా రాముని ధ్యానించుట । ఇలనీవా మనసా ।
నేనా రాముని ప్రార్థించుట । ఇలనీవా మనసా ॥నేనా॥
ఒకస్థానంబున నే । పుట్టియు పెరిగి మేము ।
సకలా బాధలు । నావం తేకదా । నీవా మనసా ॥నేనా॥
మన ఆకారంబె ఇలా । సాకారము లా యెకదా ।
వినికనుచున్నది । అది । ఏదియో తెల్పుమనసా ॥నేనా॥
నీకా ధర్మ అధర్మంబులుగ నెశక్తియుక్తి ।
నాకీ కర్మలు ఇవి । నీకును లేవా మనసా ॥నేనా॥
త్రిగుణములున్నవట । నీమదిని మీఁడీ నిండీ ।
త్రికర్ణ శుద్ధిగ నే । చేయుట నీవా మనసా ॥నేనా॥
ఇహపర సౌఖ్యములు । నీకును నాకున్నవిగా ।
సహజము ఏదో అజీం । తెల్పుడు । తెల్పుడు మనసా ॥నేనా॥

57. కీర్తన – రా॥ కాఫి తా॥ ఆది.

మనస రాముని ధ్యాన్నము చేయవు ।
నను రామా అనని వ్వవుగా ॥మన॥
ఘనమగు సదనము । హృదయములున్నది ।
గానవు ననుగనని వ్వవుగా ॥మన॥
మధురమైన రామరసము । సారము ను ఇక గోలుమా ।

ముదమునను మదిరాముని। నాట్యము। ఆడవునను ఆడనివ్వవుగా॥
నిష్ఠజేసెక్రమముగురువును । ఆశ్రయించి తెచూవుసుమ ।
దుష్టగుణములు వదలవునీవు । నన్నునువదలగనివ్వవుగా ॥మన॥
గొప్పఅధికారీవిపురికీ । తప్పుతో ోవలు నడువకుమా ।
తప్పశిక్షవిధించీపరులకు । ననువప్పనిఅనివచియింతువుగా॥మన॥
నీవేనాన్యాయాధిపతివి । నీవేనాకధిపతితవుగా ।
నీవుత్రివిధస్వరూపములుగ । సత్యగుణంబుననడుపుసుమా॥మన॥
సత్ చిత్ ఆనందమంత । సత్వరజోతమగుణములుగా ।
సతతముమదిలోఅజీముధ్యాన్నము ।
చేసియునను జేయింతువుగా ॥మన॥

58. కీర్తన – రా॥ ఆనందభైరవి తా॥ ఆట.

వెయ్యరా మోడీ వెయ్యరా ।
గురుపుత్రులంత । వెయ్యరా । మోడీ వెయ్యరా ॥వెయ్య॥
అయ్యగారికటాక్షమొందిన । సోదరీసోదరులుఎల్లరు ।
అయ్యమోడినితలచిఇంకా । మాయలన్నీవదలిమీరు ॥వెయ్య॥
తనుమనంబుధనంబిచ్చి । అనివినిమరికనుటనేర్చి ।
జననమరణము ఖేదమొదలి। తానెతత్వంబనుచుమీరు॥వెయ్య॥
మూడు రెండ్లనుమూసివేసి । జోడుజ్యోతులమెలగజేసి ।
నాడులన్నిటినిలిపివేసి । ఏడుకొండలుఎక్కిమీరు ॥వెయ్య॥
సూర్యచంద్రునిమధ్యనిలచి । తారచూచుటగగనమెగసి ।
నూరుఎందుకుఓంశబ్దం । శంఖునాపూరించిమీరు ॥వెయ్య॥
గురువు చెప్పినగుట్టువదలి । పరులపదవికిఆశపడుచు ।
ఘరనుసర్దార్ నగరమందు । నిలచియున్నఅజీంధడాఖ ॥వెయ్య॥

59. కీర్తన - రా॥ జంఝూటి తా॥ ఏక.

ఎంత భాగవున్నదన్నా । రామనామభజన ।
చింతలొదలివిన్నకన్న । జిహ్వతో అనుకున్న ॥ఎంత॥
శివశివయని ఓం । నమశ్శివాయయని ।
శివరామనామమధురం । భక్తులెల్ల గోలుచున్న ॥ఎంత॥
అంగమందులింగస్థానం । శివాలయంబది ।
అంగభంగముచేసేలింగ । భక్తులారచూచుచున్న ॥ఎంత॥
గురుబోధలైనవారు । గురుబోధకానివారు ।
హరిహరభక్తులంత । మిత్రులైయున్నరన్న ॥ఎంత॥
సర్దార్ నగరం । గ్రామమందు । వీరాంజనేయగుళ్లో ।
సర్వత్రులుగుమిగూడి । రామధ్యాన్నముచేయుచున్న ॥ఎంత॥
అజ్ఞానంబుత్రోసివేసి । సుజ్ఞానంబునొసగు రాము ।
ఆజ్ఞబద్ధుడైనఅజీము । మొరాలకించుమన్న ॥ఎంత॥

60. కీర్తన - రా॥ కల్యాణి తా॥ రూపకము.

రామకృష్ణయననిజిహ్వా । ఉండుటెందుకో । జీవా ॥రామ॥
కష్టంబనకనుతప్పక । సరిగరిసరినిసలంటది ।
ఇష్టంబైనటుసీనిమ । పాటలుపాడుచునుంటదీ ॥రామ॥
నేటుగసంగీతపరుల । పట్టుకొవర్లుచుచుంటది ।
నిష్ఠాధ్యానంబెరుగక । తులువాపలుకుచునుంటది ॥రామ॥
మనసంటెనెకద ఈజిహ్వాయు । అటులనుచుంటది ।
వినిజిహ్వాతో ఈతనువిది । గప్పావవినుచుంటివికద ॥రామ॥
అన్నదివిన్నదిఅన్నీ । కన్నులేకనుగొనుచుండును ।
పన్నగశయనాముఖ్యాలు । ఎవరో కానను నేనిక ॥రామ॥

ఈషణాత్రయములచిక్కిన । దూషణజిహ్వాకుచేసిన ।
ద్వేషములొందలించవె । నాపోషణకర్తవునీవిక ॥రామ॥
ధరసర్దార్ నగరములో । నిరతముఅజీంధడాఖు ।
మరువకనినుదలచునట్టి । జ్ఞానంబొసగుటమొరలిడే ॥రామ॥

61. కీర్తన - రా॥ మాండు తా॥ ఆది.

కదులదుపాముదీ । పుట్టలోయున్నదీ ।
భుసగొట్టుచునే । యున్నదిరా ॥కదు॥
ధరపైతోకయులేదెటుపట్టుదు ।
శిరమాకాశం । పైఎటుకొట్టుదు ।
హరిహరఫణికెటు । ఆరడిపెట్టుదు ।
తరుముచుదానికి । ఎటువెలినెట్టుదు । జీవా ॥కదు॥
పుట్టలోనడుమది । కూర్చొనియున్నది ।
ఘట్టిగకుండలివేసుకయున్నదీ ।
చుట్టదిదిశలంజూచుచునున్నది ।
నిష్ఠాజేసెడి । స్థలమునయున్నదీ । జీవా ॥కదు॥
గృహమునమబ్బులో । గుప్పునదుమికితి ।
సోహంబనురోకలిచేబట్టితి ।
మోహంబున । ఆపామునుజంపితి ।
కోహంకస్త్వంభావంబొందలితి । జీవా ॥కదు॥
దక్కితిచంపితి । పామునునేనని ।
ఎక్కితిపుట్టను । నిక్కిచూచితిని ।
చక్కనివెన్నెలచుక్కలరాయుని ।
పక్కణమునమున । పరబ్రహ్మకళ । జీవా ॥కదు॥

గురువరపుత్రిష్ఠాత్రై మునువారికి ।
హరిహరభక్త సమాజమువారికి ।
నిరతముభజన జేసెటివారికి ।
శరణనిమ్రొక్కె అజీంధడాఖ । జీవా ॥కదు॥

62. కీర్తన - రా॥ అరభి తా॥ ఆట.

కృతఘ్నుడను నేను రామా ।
ఘోరాపాపాత్ముడను నేను రామా ।
ధరణీలోవరులెల్ల భజన । చేయుచునుండ ।
వారికెల్లను నేను । వెక్కిరించుచునుంటి ।
ధర్మమొదలిఅధర్మంబూని । సత్యవ్రితులనసత్యులంటిని ।
సర్వకాలమునీదుస్మరణ । జేసెవారలకష్టపెట్టిన ॥కృ॥
శాంతిక్షాంతయురానెరాదు । రామా ।
భ్రాంతినామదివదలిపోదు ।
కాంతలెచ్చటనున్నచూచి । దూషింతును ।
అంతుతెలియనివెన్నో । దుష్కర్మలేయుండె ।
పంతమొదలనివృత్తులన్ని । చెంతజేరెనువదలిపోవు ।
వింతలన్నివిన్నవారలు । పాదరక్షతోకొట్టుచున్న ॥కృ॥
నాపాప్తమిదియేమొ రామా ।
ఇట్లుముద్రించె । నాసటిపై బ్రిహ్మ ।
ఈపాప్తమునుదుడిచి । జ్ఞానలేఖయువ్రాసి ।
ఆపదలనుబాపు । నీపాదములువిడువ ।
భేదభావముపూనినే । నజ్ఞానమనెడికత్తిబట్టితి ।
వదలగొట్టుఅజీమునేడు । వదలదదియజ్ఞానఖడ్గము ॥కృ॥

63. కీర్తన - రా॥ కాంభోజి తా॥ ఏక.

శంభుశంభుశంభుశంభు । శంభుశివశంకరా ।
శంభుఅల్లమహాప్రభు । జగమెల్లనీవెరా ॥శంభు॥
మొరాలకించిమమ్ము । కరుణతోబ్రోవరా ।
త్రికాలవాసిశంభు । త్రిశూలధరహార ॥శంభు॥
మండలధిపతిత్రిశబ్దకర్త । త్రిగుణాతీతప్రవిమలఓంకార ॥శంభు॥
నీవుతప్పఇతఃపర । వేల్పులన్నికల్లరా ।
కావుమయ్యనన్నుఅజీం । నీవేజగదీశ్వరా ॥శంభు॥
సద్గారునగరభక్త । సమాజపోషఘన ।
దయార్ద్రిహృదయజ్ఞాన । దాయకత్రిపురహార ॥శంభు॥

64. కీర్తన - రా॥ మోహన తా॥ జుల్వ,

జై దేశికేంద్రమీకు । జయమీమంత్రమహిమలకు ॥జై దే॥
నేనేకదగురుపుత్రుడ । నేనేకదమీదాసుడ ।
నేనేమీదుపదభృత్యుడ । నిరతముమిమునమ్మియుంటి ॥జై దే॥
ధరతారకమంత్రమదియే । స్థిరముగతరియించునటుల ।
వరమొసగినవారెమీరు । గురునాథాదీనపోష ॥జై దే॥
జ్ఞానధ్యానముసుసమాధి । స్నానస్థానస్వప్నస్థిష్ట ।
సూన్యాసనంబునందు । గనుమనిరాదృక్కునందు ॥జై దే॥
గంగయమునసరస్వతీనది । సంగమయ్యెస్థళమదిఇది ।
అంగమెల్లభంగపరచి । లింగమంచుజూడుమన్న ॥జై దే॥
గురుకుమారస్వామిఇట్టి । తరగనిఆస్పదమునొసగి ।
సద్గారునగరమున । అజీం । హరిధ్యానముచేయుమన్న॥ జై దే॥

65. కీర్తన - రా॥ భీంపలాస్ తా॥ ఆది.

కల్లనిజమాయెగా । కోరికతీరెగా ।
సాటివారునవ్వుచుండ । తల్లడిల్లనాయెగా ।
ఓ...గిరులుచూచె। మృగములుబలికె। చిత్రముకాదా రామా।
చిత్రముకాదా రామా ॥కల్ల॥
ప్రాప్తమిటులాయెగా । ప్రేమలోదలిపోయెగా ।
ప్రేమగల్లమరదినన్ను । కానలోదలిపోయెగా ।
ఓ...రజకునిమాటరాజులువప్పుట । చిత్రముకాదా రామా ।
చిత్రముకాదా రామా ॥కల్ల॥
రామరాజ్యంబాయెగా । రాజసగుణములుహెచ్చెగా ।
నిర్మలమైనహృదయమునందున। కామక్రోధములొచ్చెగా।
ఓ...రామాయణముపారాయణులకు। చిత్రముకాదా రామా।
చిత్రముకాదా రామా ॥కల్ల॥
అజీముఇట్లువ్రాసెగా । సుజనులకెల్లదెల్పెగా ।
రుజువులేనివార్తలెల్ల । ప్రజలువప్పినారుగా ।
నాటకమాడిరిసర్దార్ నగరులో । చిత్రముకాదా రామా ।
చిత్రముకాదా రామా ॥కల్ల॥

66. కీర్తన - రా॥ గరుడధ్వని తా॥ ఆట.

శివశివాయనియందునా । నిను । కేశవాయనియందునా ।
దేవుడాయనియందునా । శ్రీరామకృష్ణాయందునా ॥శివ॥
ద్వైతమొదలుకుందునా । అద్వైతమునునిలచుందునా ।
వేదశాస్త్రపురాణములను । చెవులతోవినుచుందునా ॥శివ॥

పూజఎవరికిచేసుకుందును । పూజ్యులెవరనియందును ।
పూజఅర్ధమెపూజయున్నది । పూజనేనైయుందును ॥శివ॥
నిరంజనాయనియందునా । నిరూపుడాయనియందునా ।
విరాట్స్వరూపుడవైనిలచిన । లీలనీదనుకుందునా ॥శివ॥
నీవునీవనుచున్ననన్ను । కావుదీనపోషణ ।
నీవెఅల్లమహాప్రభో । అజీమటంచునుతలుతునా ॥శివ॥

67. కీర్తన – రా॥ మిశ్రమ బిళహరి తా॥ ఏక.

నిన్నేధ్యానించవలె । ఈశ్వరా । జగదీశ్వర ।
నిన్నేప్రార్థించవలె । ఈశ్వరా । జగదీశ్వర ॥నిన్నే॥
మానాభిమానములొదలి । స్నానముగంగాయమునలొచేసి ।
స్థానములున్నమురుకులనూడ్చి । గానముశంభోయనుచుచేసి ।
పూనికరేచకకుంభకపూరక । తోడుత ।
ఓంశబ్దమునుపూరించి । పూరించి । మించి ॥నిన్నే॥
ధ్యాసలన్నిసున్నచేసి । ఆసనంబును । తనువునుచేసి ।
నివాసమందునమనస్సుచేసి । మోసపోకనుశంభో ।
శబ్దం । పూరించి । పూరించి ॥నిన్నే॥
మూలాధారంబేదోతెలసి । కేలుమోడ్చుకఅచ్చటనిలచి ।
మూలలొగణపతికొలువునుకొలచి ।
మేల్కతోబ్రహ్మాధారంబందున ।
శంభోశబ్దం । పూరించి । పూరించి ॥నిన్నే॥
గ్రక్కునవదలియుబ్రహ్మాధారము ।
చక్కగచేరియుమణిపూరకము ।

నిక్క మెనిలచి । అనహాతపురము ।
శంభోశబ్దం । బూరించి । బూరించి ॥నిన్నే॥
విశుద్ధఆగ్నేయములలోనిన్నే । నిశ్శబ్దంబై । తలచుచునిన్నె ।
